విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, జూలై 2024

కుష్టు రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : కుష్టు వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి శారదాబాయి తెలిపారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించి కుష్టు సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రోగులను గుర్తించి, వ్యాధిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. కుష్టు వ్యాధిని వంద శాతం అరికట్టడంలో భాగంగా అనుమానితులను గుర్తించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్యకేంద్రాల పరిధిలో 1610 మంది ఆశా కార్య కర్తలతో సర్వే చేపట్టామన్నారు. వైద్యాధికారి ఇమ్రాన్, సీహెచ్‌వో రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్ రాంలింగారెడ్డి పాల్గొన్నారు.

ఫెయిల్యూర్ అయిన ఈవీఎంలు తరలింపు

విశాలాంధ్ర - నంద్యాల: సార్వత్రిక ఎన్నికలకు కోసం వచ్చిన ఈవియంలలో ఫెయిల్యూర్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను సోమవారం బెంగళూరుకు తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి తెలిపారు. సోమవారం టెక్కె మార్కెట్ యార్డ్‌లో భద్రపరిచిన ఈవీఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫెయిల్యూర్ అయిన ఈవీఎంలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బెంగళూరు బెల్ కంపెనీ నుండి వచ్చిన ఈవీఎంలలో ఫెయిల్యూర్ అయిన 435 ఈవీఎంలను బెంగళూరుకు తరలిస్తున్నట్లు తెలిపారు. కమీషనింగ్‌లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు 194, మాక్ పోల్ డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు 111, రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు 51, ఫస్ట్ లెవెల్ చెక్‌లో పనిచేయని ఈవీఎంలు 78, ట్రైనింగ్లో డిఫెక్ట్ వచ్చిన ఒక ఈవియం వెరసి మొత్తం 435 ఈవీఎంలను స్కాన్ చేయడం పూర్తయిందని, వీటన్నింటిని బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సాంకేతిక లోపం కారణంగా పనిచేయని 75 కంట్రోల్ యూనిట్లు, 165 వీవీ ప్యాట్లు, 195 బ్యాలెట్ యూనిట్లు మొత్తం కలిపి 435 ఈవీఎంలను సోమవారం బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎ.పద్మజ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున రియాజ్ బాష, బిజెపి తరపున కె.చంద్రశేఖర్ రెడ్డి, టీడీపీ తరపున శివరాంరెడ్డి, వైసీపీ తరపున సాయిరాం రెడ్డి, సీపీఐ (ఎం) తరపున నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అతిసార వ్యాధులను నియంత్రించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ, డయేరియా, మలేరియా, టైఫాయిడ్ వంటి అతిసార వ్యాధులను అరికట్టాలని సీపీఐ అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు కోరారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అనుపమకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో 29 వార్డులు దాదాపు 60 వేల జనాభా కలదని వర్షాకాలం రావడంతో ఆయా కాలనీలో డ్రైనేజీలు సరిగా లేక రోడ్లపైన్నే నీరు నిలబడి బురదమయంగా మారుతుందన్నారు. డ్రైనేజీ కాలువలు సరిగా లేక మురుగునీరు నిలిచి దోమలు వృద్ధి చెంది పట్టణంలో డయేరియా మలేరియా అతిసార వ్యాధులు ప్రబలుతున్నాయని, పట్టణంలోని ప్రజలు భయాందోళనలకు గురి కావడం జరుగుతుందన్నారు. దోమలు విపరీతంగా ఉండడంతో రోగాలు పెరిగే అవకాశం ఉందన్నారు. శానిటేషన్ అధికారులు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ ఫినాయిల్ ఫాగింగ్ మిషన్‌తో దోమల మందు చల్లి మురికి కాలువలు శుభ్రం చేయాలన్నారు. రైతు సంఘం నాయకులు బి.ఉపేంద్ర, భాస్కర్ గౌడ్, కేశవ గౌడ్, యాకోబు, మౌలాలి, సుధాకర్ స్వామి, కె.మంగమ్మ, సాలమ్మ, లక్ష్మీదేవి, మేకల లక్ష్మమ్మ, వేలమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాలికలను సంరక్షించుకోవాలి..

విశాలాంధ్ర - మిడుతూరు : సమాజంలో బాలికలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు బి.వరలక్ష్మి, పి.రేణుకాదేవి తెలిపారు. సోమవారం మిడుతూరులోని మోడల్ స్కూల్‌లో బాలికలకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో - బేటీ పడావో, 100 రోజుల అవగాహన, బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు లింగ వివక్ష లేకుండా ఆడపిల్లలను మగ పిల్లల మాదిరిగానే సమానంగా పెంచాలన్నారు. కిశోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమము జాగ్రత్తలు మహిళా సాధికారికత సామాజిక స్పృహ కలిగి ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, మహిళా సంరక్షకురాలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి..

విశాలాంధ్ర - వెలుగోడు : వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ రవీంద్ర నాయక్ తెలిపారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం వినియోదారులకు, రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. పవర్ కట్ ఉన్న సమయంలో ట్రాన్స్ఫార్మర్, ఏబీ స్విచ్‌ల వద్ద సొంతంగా రిపేర్ చేయకూడదన్నారు. వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలు పడిపోయినా, విద్యుత్ వైర్లు కింద పడి ఉన్నా వెంటనే విద్యుత్ శాఖ ఏఈ, లైన్మెన్ కు కానీ 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

విశాలాంధ్ర - బనగానపల్లె: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టౌన్ సీఐ గంట సుబ్బారావు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన పిల్లలు-సామాజిక భద్రత అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ గంటా సుబ్బారావు విద్యార్థులతో మాట్లాడుతూ చెడు అలవాట్లు పొగ తాగడం, గుట్కా, మద్యం వంటి వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. ర్యాగింగ్, బాలికలపై జరిగే అత్యాచారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళపై దాడి.. 14 మందిపై కేసు నమోదు..

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ఎల్లావత్తుల గ్రామానికి చెందిన శివమ్మ అనే మహిళపై దాడి చేసిన 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ భూపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మే నెల 15న శివమ్మ ఎన్నికల ప్రచారంలో టీడీపీకి మద్దతుగా ప్రచారం చేస్తుందని అదే గ్రామానికి చెందిన హరి, శివుడు, నరసింహులు, సుబ్బలక్ష్మి, పుల్లయ్యతో పాటు మరో 9 మంది దాడి చేసి, కాళ్లు, చేతులతో కొట్టారన్నారు. దీంతో ఆమె భయపడి గ్రామంవదిలి వెళ్లిపోయిందన్నారు. తిరిగి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిందన్నారు. దాడికి పాల్పడిన వారందరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.

27న మండల సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర-అవుకు: ఈ నెల 27వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నారని, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని అన్నారు.

ఎనిమిది మంది పేకాటరాయుల్లు అరెస్టు..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ గోపీనాథ్ రెడ్డి సోమవారం తెలిపారు. గ్రామ సమీపంలోని కుంట వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో పేకాట స్థావరంపై తమ పోలీస్ సిబ్బందితో దాడి చేశామన్నారు. పేకాట స్థావరం వద్ద రూ.12430 నగదును సీజ్ చేసి, పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పురుగు మందు ప్రభావంతో 20 మందికి అస్వస్థత...

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో పొలం పనుల కోసం వెళ్లిన పట్టణానికి చెందిన 20 మంది కూలీలు సోమవారం పురుగుమందుల ప్రభావంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మొక్కజొన్న పంటకు గుళికలు వేసిన కూలీలు అనంతరం భోజనం చేశారు. అనంతరం కూలీలు ఒక్కసారిగా వాంతులు చేసుకుంటూ కిందకు పడిపోవడంతో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పురుగుమందు ప్రభావంతో ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, నాగేశ్వరమ్మ, ఉమాదేవి, బాబులమ్మ, నాగేంద్రమ్మలు తీవ్ర అస్వస్థకు గురి కావడంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మిగిలిన 14 మంది కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్‌లో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాలుకు మౌలిక సౌకర్యాలను కల్పించాలని మానవ హక్కుల రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్‌చైర్మన్ కంబగిరి స్వామి అధికారులను కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఇంచార్జి ఎంపీడీవో ప్రసాద్ రెడ్డికి ఆయన వినతి పత్రం అందజేశారు. అంతకుముందు లక్ష్మీ నగర్‌లో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో కంప చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి విద్యుత్తు లైట్లు, తాగునీటి వసతి కల్పించాలని కోరారు.

లారీ అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తా...

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : లారీ అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తామని తాలూకా టీడీపీ నాయకులు భార్గవ రామ్ హామీ ఇచ్చారు. సోమవారం ఆళ్లగడ్డ లారీ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఇతర ప్రాంతాల నుండి ఎక్కువ లారీలు వస్తున్నాయని, తమకు ట్రాన్స్‌పోర్ట్ లేక ఉపాధి కరువైందన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో ఈ-స్టాంపులు అధిక ధరలకు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులు రద్దు చేస్తామని ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ నాయబ్ అబ్దుల్ సత్తార్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ-స్టాంపింగ్ విధానం ద్వారా ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ పరిధిలో 12 మందికి లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ స్టాంప్ విక్రయ దుకాణాలలో ఈ స్టాంపులను ఉన్న ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తమకు ఫిర్యాదులు వచ్చాయని ఫిర్యాది మేరకు పరిశీలించామన్నారు. ఎక్కడ ఎక్కువ ధరలకు విక్రయించడం లేదని, తమ పరిశీలనలో తెలిసిందని ఆయన తెలిపారు. ఎవరైనా ఈ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని, లేదా జిల్లా ఈ స్టాంపు విక్రయముకు సంబంధించిన మేనేజర్ నర్సిరెడ్డి దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు. వివాహ రిజిస్ట్రేషన్లు ఆన్లైన్ విధానం ద్వారానే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మ్యారేజ్ సర్టిఫికెట్ల విధానంలో ఎలాంటి అవకతవకలు జరిగేందుకు ఆస్కారం లేదని ప్రభుత్వం నిర్దేశించిన చలానా మాత్రమే చెల్లించాలన్నారు. కార్యాలయ అధికార సిబ్బంది పేరు చెప్పి ఎవరైనా అధిక మొత్తాన్ని అడిగితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సబ్ రిజిస్టర్ నాయబ్ అబ్దుల్ సత్తార్ స్పష్టం చేశారు.

ప్రజా ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించండి

విశాలాంధ్ర - నంద్యాల: ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్వీకరించిన ప్రజా ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. డీఆర్వో ఎ.పద్మజ, జిల్లా అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి ప్రతి ఫిర్యాదును మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల పరిధిలో శాఖల సమన్వయ లోపం వల్లే జిల్లా కేంద్రానికి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని, డివిజనల్, మండల స్థాయి సిబ్బంది సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన అర్జీని కూడా చదవలేని స్థితిలో కొంతమంది అధికారులున్నారని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేసుకొని పరిష్కార మార్గం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో 201 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో నంద్యాల జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సబ్ జూనియర్, జూనియర్ సెలెక్షన్స్ ఈ నెల 20న నిర్వహించారు. జూనియర్ విభాగంలో అనంత జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థి నరసింహ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఆగస్టు 17, 18 తేదీల్లో సత్యసాయి జిల్లా కదిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాడని అయన తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రదర్శన ఇచ్చి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని కోరారు. ఈ సందర్భంగా పీడీ వెంకటరమణని చైర్మన్, ప్రిన్సిపాల్ అభినందించారు.

ఉర్దూ పాఠశాలకు విద్యార్థి బస్సు పునరుద్ధరణ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: విద్యార్థి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే పట్టణంలోని నంద్యాల రస్తాలో ఉర్దూ హైస్కూల్‌కు గత వైసీపీ ప్రభుత్వ హయంలో రద్దు చేసిన ప్రత్యేక ఏపీఎస్ఆర్టీసీ విద్యార్థి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు. ఏపీఎస్ ఆర్టీసీ విద్యార్థి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మండల స్థాయి సమావేశం జరిగింది. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి రైతులు పొలం కౌలుకు సంబంధించి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని కౌలు రైతులకు ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్ రెడ్డి, ఆర్ఐ రాఘవేంద్ర, అగ్రికల్చర్ ఏవో సుబ్బారెడ్డి, ఏపీవో హరి కృష్ణ, విద్యుత్ ఏఈలు గజ్జప్ప, శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబులేసు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదికి చేరిన నామినేషన్లు

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు నగరపాలక సంస్థ స్థాయీ సంఘం కమిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల సంఖ్య తొమ్మిదికి చేరింది. సోమవారం 5మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. 7వ వార్డు కార్పొరేటర్ పి.జుబేర్ అహ్మద్, 10వ వార్డు కార్పొరేటర్ షేక్ యూనూస్ బాష, 23వ వార్డు కార్పొరేటర్ కటారి పల్లవి, 24వ వార్డు కార్పొరేటర్ జక్కుల రమనమ్మ, 43వ వార్డు కార్పొరేటర్ కె.మునెమ్మ తమ నామినేషన్ పత్రాలను అదనపు కమిషనర్ రామలింగేశ్వర్‌కి సమర్పించారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన కాటసాని సోదరులు

విశాలాంధ్ర - నంద్యాల : మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34వ ఉచిత శస్త్ర చికిత్సల వైద్య శిబిరాన్ని మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ ఏడాది 110 మంది రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు ఈ వారమంతా నిర్వహిస్తున్నామని, తనతో పాటు దేశంలో నిష్ణాతులైన మరి కొంతమంది చెవి ముక్కు గొంతు వైద్యులను ఈ శిబిరంలో ఆపరేషన్లు నిర్వహించడానికి ఆహ్వానించామన్నారు. ఈ శిబిరాన్ని మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మధుమణి కుటుంబంతో తమకు అనేక దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉందని, మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ నాగమణి, వారి కుమారుడు చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మణిదీప్, కుమార్తె డాక్టర్ మధుప్రీతి, కోడలు సింధు, అల్లుడు ప్రణీత్‌లు శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, నంద్యాల సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, మాజీ జెడ్పీటీసీ సూర్య నారాయణ రెడ్డి, పారిశ్రామిక వేత్త బొగ్గరపు నాగరాజు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధుప్రీతి, ప్రణీత్, సింధు, శిబిరంలో చికిత్సలు పొందడానికి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు

విశాలాంధ్ర - రుద్రవరం: మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో సిబ్బంది కొరత కారణంగా ఖాతాదారులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న మేనేజర్‌తో పాటు ఫీల్డ్ ఆఫీసర్‌ను అధికారులు బదిలీ చేశారు. దీంతో వారి స్థానంలో ఇప్పటివరకు అధికారులను నియమించక పోవడంతో ఖాతాదారులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కెనరా బ్యాంకులో దాదాపు 7 వేలకు పైగా ఖాతాదారులు ఉన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులు పంట రుణాలు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ లేకపోవడంతో పంట రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. గత 20 రోజులకుపైగా బ్యాంకులో ఉన్న సిబ్బంది మాత్రమే అరకొరగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారు. బ్యాంకులో కొత్తగా అకౌంటు చేసుకోవడానికి వీలు లేకుండా పోయింది. ఖాతాదారులు పూర్తిస్థాయిలో బ్యాంకు సిబ్బంది లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కెనరా బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి సిబ్బంది కొరతపై సమస్యను తీసుకెళ్లిన వారుఇంతవరకు స్పందించలేదని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కెనరా బ్యాంకు మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమించాలని ఖాతాదారులు రైతులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-డోన్: పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి విజయ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రజాక్, దివాకర్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డోన్ పట్టణం సుందర్ సింగ్ కాలనీలో గత 20 ఏళ్లుగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు సరిగా లేవని, దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజీ కాలువల్లో మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, దోమకాటు వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు టైఫాయిడ్, మలేరియావంటి విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివ, మనోహర్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర - నంద్యాల : వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను, దాడులను అరికట్టాలని టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. నంద్యాలలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చి కరెక్టుగా 40 రోజులు అయిందని, సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తుంటే ఈ జగన్మోహన్ రెడ్డి చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్నారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబును ఏమి చేసుకోలేరని, ఈ రాష్ట్రం వచ్చే మూడేళ్లలో స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి (బీసీ విభాగం) బి.గోవిందనాయుడు, డోన్ మండల కన్వీనర్ శ్రీనివాసులు, ప్యాపిలి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చాకలి లింగస్వామిని హత్య నిందితులను శిక్షించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు: చాకలి లింగ స్వామి మృతికి కారకులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం నందికొట్కూరు పట్టణ ప్రెసిడెంట్ పైయింటి విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి.సంజన్న, మాజీ ప్రెసిడెంట్ జయన్న డిమాండ్ చేశారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో చాకలి లింగస్వామి హత్య ను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన చాకలి లింగస్వామి అలియాజ్ ఎర్రన్నని అతి కిరాతకంగా చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. హత్యకు గురైన చిన్న లింగస్వామి కటుంబం రోడ్డు పాలైందని, కాబట్టి ఆ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా, 2 ఎకరాల వ్యవసాయ భూమిని ఇచ్చి ఇద్దరి ఆడ పిల్లలను ప్రభుత్వమే చదివించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చాకలి దేవనూరు ఆంజనేయులు, బొల్లవరం శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే వార్డుల్లో సమస్యలు

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని వార్డులను గత పాలకులు సమస్యల నిలయంగా మార్చారని, ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను తీర్చకుండా వాటిని అలాగే వదిలేయడంతో వార్డులన్నీ సమస్యల నిలయంగా మారాయని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నంద్యాల 37వ వార్డు టీడీపీ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి, మామిడి నాగరాజుల ఆధ్వర్యంలో నందమూరినగర్ వార్డు పర్యటనలో ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడంతో వార్డు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ ఫిరోజ్ వార్డు మొత్తం తిరిగి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, ఖలీల్, షబ్బీర్, తాటికొండ బుగ్గ రాముడు, దేరెడ్డి శివ నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని, మరాటి సూరి, బండల అక్బర్, గౌస్ బేగ్ మున్సిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తాం

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు: సమాజంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణిలు తెలిపారు. సోమవారం సీఆర్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య కర్నూలు నగర మూడవ మహాసభ సులోచనమ్మ అధ్యక్షతన జరిగింది. మొదటగా మహిళా సమాఖ్య పతాకాన్ని ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గిడ్డమ్మ, శ్రావణిలు మాటాడుతూ దేశవ్యాప్తంగా మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.అర్ధరాత్రి మహిళా నడిరోడ్డుపై స్వేచ్ఛగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయ పడ్డారన్నారు.దేశంలోఎక్కడ చూసినా కనీసం ఇళ్లల్లో ఉన్న మహిళలకు కూడా రక్షణ కరువైందన్నారు. ఇటీవల నంద్యాల జిల్లాలో ముచ్చుమర్రిలో 9 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య దారుణమన్నారు. పాలకులు మహిళల పైన అత్యాచారాలు హత్యలు జరిగినప్పుడు కంటి తుడుపు చర్యలుగా నిర్భయ, దిశా, లాంటి చట్టాలు చేస్తున్నారు కానీ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంతో రోజురోజుకి మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఆరు నెలల చిన్న పాపను మొదలుకొని 60 ఏళ్ల పండు ముసలి వరకు కామాంధుల చేష్టలకు బలైపోతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని అరికట్టడం కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళల్లో చైతన్యం కల్పించి మహిళా రక్షణ కోసం మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మహిళల్లో చైతన్యం కలిగించేవిధంగా మహిళలు అందరం కలిసి ఉద్యమిద్దామని వారు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాధం,సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలకు చదువును దూరం చేసి మనుధర్మ శాస్త్ర ప్రకారం మహిళలకు వంటింటికే పరిమితం కావాలని కుటిల ప్రయత్నాలు చేస్తుందని వీటిని తెలుసుకుని మహిళలందరూ బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ఎన్నికలప్పుడు మాత్రం మహిళల గుర్తుకు వస్తారని ఎన్నికల ముందు అగ మేఘాలమీద మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించి అమలు చేయకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోనే పాలకులు కూడా ఎన్నికల అప్పుడు మహిళలకి అనేక వాగ్దానాలు చేస్తూ అధికారం చేపట్టిన వెంటనే వాటిని మర్చిపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, దళిత హక్కులపోరాటసమితి జిల్లా కార్యదర్శి మహేష్‌లు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం ఉద్యమించే ప్రత్యక్ష పోరాటంలో మా మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో మహిళా సమాఖ్య నాయకులు రేణుక, ఆశా బేగం, నాగేశ్వరమ్మ, నాగేంద్రమ్మ, జయమ్మ, పావని, భీమేశ్వరి, అంజలి, ఇమాం బేగం, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవం



ఏపీ మహిళా సమాఖ్య కర్నూలు నగరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణిలు తెలిపారు. నగర గౌరవాధ్యక్షురాలుగా ఆశాబేగం, అధ్యక్షురాలుగా సి.నాగేంద్రమ్మ, ఉపాధ్యక్షురాలుగా సుధాదేవి, సోఫియా, నగరప్రధాన కార్యదర్శిగా వి.భారతి, సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వరమ్మ, విజయ, మల్లేశ్వరమ్మ, ఆదిలక్ష్మి,పావని, సువర్ణమ్మతో పాటుగా మరో 15 మందిని నగర సమితి సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలియజేశారు.

తహసీల్దార్ సంతకాల కోసం పడికాపులు

విశాలాంధ్ర–ఆదోని రూరల్: ప్రజలు అవసరాల కోసం అప్లికేషన్లపై తహసీల్దార్ సంతకం కోసం ఆయన కార్యాలయం గుమ్మం ఎదుట గంటల తరబడి నిలుచున్నప్పటికీ తహసీల్దార్ ఓ అధికారితో సమావేశం సాకుతో ప్రజల అవసరాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యానికి నిదర్శనమైన ఘటన సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. సంతకాలకే గంటల తరబడి నిలుచబడితే..రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎన్ని రోజులు కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు తిప్పిస్తారో స్పష్టంగా అర్థమవుతుందని అక్కడ నిలుచున్న ప్రజల చేత విమర్శలు ఎదురయ్యాయి. పిల్లల చదువులకు అకడమిక్ ఇయర్ ప్రారంభం కావడంతో తదితర అప్లికేషన్లపై తహసీల్దార్ సంతకానికి గంటల తరబడి వేచి చూడాల్సిన దౌర్భాగ్య పరిస్థితి.రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో దందాపేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు నెలకొంది. బదిలీ సందర్భంలోనే తహసీల్దార్ ప్రజల చేత పడికాపులు కాపిస్తుందంటే గత నెలల తరబడి ఇదే పరుస్థితి ఉండేదని ప్రజల చేత ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.సంతకాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,ప్రజలకు తగిన న్యాయం చేసి పంపాలని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో దందా

- వైసీపీ అండతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు- ఎదల భూములు దోచుకున్నారు
- భూ అక్రమాలకు తహశీల్దారులు సబ్ రిజిస్ట్రార్‌లు వత్తాసు పలికారు
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో అక్రమ లే అవుట్‌లపై విచారణ జరిపించాలి–బైరెడ్డి



విశాలాంధ్ర–కర్నూలు సిటీ: ఉమ్మడి కర్నూలు జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వైసీపీ నాయకులు అండ, తహశీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్‌ల వత్తాసు కారణంగా పేదలు, ప్రభుత్వ భూముల్లో పెద్ద ఎత్తున వ్యాపారులు రియల్ దందాకు పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆరోపించారు.సోమవారం బైరెడ్డికాంప్లెక్స్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కర్నూలు మండలం రుద్రవరం గ్రామపంచాయతీలోని నిషేధిత సర్వేనెంబర్ 608/ హెచ్‌లో ప్రభుత్వ ఆసైన్డ్ భూమిలో అక్రమ లేఔట్లు వేసి డీఆర్సీ మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రయ్య పేదలను, ప్రభుత్వాన్ని మోసం చేశారని విమర్శించారు. సర్వేనెంబర్ 608/హెచ్ అసైన్డ్ భూమిని సర్వే నెం. 777/1సీగా డివైజ్ చేసుకునేందుకు మండల రెవెన్యూ అధికారులకు ఆయన ఆరోపించారు. కర్నూలు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోకొచ్చే ఒరిజినల్ ఈసర్వే నెంబరు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ డివైజ్ కాబడిన సర్వే నంబర్ పేరున 5.07 ఎకరాల్లో వేసిన నాన్ అప్రూవల్ లేఔట్‌లో సబ్ రిజిస్టర్ రిజిస్ట్రర్లు చేశారని బైరెడ్డి ఆరోపించారు. ఇది ఒక్కటే కాదని ఉమ్మడి కర్నూలు జిల్లాలో చెరువులు వంకలు,చెరువులు, వాగులు, కేసీకెనాల్ తదితర ప్రభుత్వ పోరంబోకు చెందిన వేలాది ఎకరాల భూములు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మార్చి వేల కోట్లు దండుకున్నారని విమర్శించారు. వైసీపీ నాయకుల అండతో రియల్ భూ దందా చేసిన వ్యాపారులతోపాటు వారికి సహకరించిన తహశీల్దారులు, సబ్ రిజిస్ట్రార్‌లపై విచారణ జరిపించి కఠినచర్యలు తీసుకోవాలని బైరెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరిగిన రియల్ భూ దందాపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి విచారణ జరిపించాలని కోరతామని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చెప్పారు.

పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి-ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర–మంత్రాలయం: ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో మంత్రాలయంలో రైతుసంఘం నియోజకవర్గ సమితి సమావేశం ఆంజనేయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరైవారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో నూతనంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టులను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సత్వరమే పూర్తి చేసేందుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు.మరి గత ప్రభుత్వం ఎన్నికల ముందు 2023లో కరువుకు సంబంధించి నష్టపరిహారం గత ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ చాలామంది రైతులకు రాలేదని, ఈప్రభుత్వం శ్రద్ధ చూపి మిగిలిన రైతుల ఖాతాల్లోకి ఇన్పుట్ సబ్సిడీ నిధులు జమ చేయాలని వారు కోరారు గత ప్రభుత్వం రైతుల పంటలకు బీమా కట్టిందని, ఈ ప్రభుత్వం రైతుల ఖాతాలోకి ఉచిత పంటల భీమాను రైతుల ఖాతాల్లోకి జమ చేయాల్సి ఉందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు 90 శాతం రాయితీకే ఇవ్వాలని బ్యాంకులు పంట రుణాలు షరతులు లేకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని పాత అప్పులు రద్దు చేయాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శులు గోపాల్, నరసింహ నాయక్, రైతు నాయకులు చంద్ర, నాయకులు జాఫర్, పటేల్, భీమేష్, తిక్కన్న, నరసింహులు , గిడ్డయ్య, గాబ్రియల్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మించాలి

విశాలాంధ్ర–ఆదోని రూరల్: స్థానిక కొత్త బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న హిందూ స్మశాన వాటికకు ప్రహరీగోడ లేకపోవడంతో అక్కడ ఉన్న కొంతమంది యువకులు మద్యం సేవిస్తూ పవిత్రమైన స్థలాన్ని అపవిత్రం చేస్తున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్,సహాయ కార్యదర్శి విజయ్,రాముడు తదితరులు మున్సిపల్ కమిషనర్‌కి సోమవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్మశాన వాటికకు దగ్గరలో ఉన్నటువంటి కొన్ని కాలనీల ప్రజలు చనిపోయిన వారిని అస్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని,అంతటి పవిత్రమైన స్థలాన్ని మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.తక్షణమే మునిసిపల్ అధికారులు స్పందించి స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు.వీధికుక్కలు పాదచారులపై తిరగబడి స్వైరవిహారం చేస్తున్నాయని, రక్త గాయాలతో పలువురు ఆస్పత్రి పాలయ్యారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

వనరులను ప్రదర్శిస్తూ విద్యా బోధన చేయాలి

విశాలాంధ్ర–పత్తికొండ: స్థానిక వనరులను ప్రదర్శిస్తూ విద్యాబోధన చేయాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ సూచించారు. సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని హెచ్‌ఎం. భ్రమరాంబ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వనరులను ప్రదర్శిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేయాలన్నారు. బోధనలో స్థానిక వనరుల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ రకాల బోధన సామాగ్రి నమూనాలు తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు.

నాటు సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు

విశాలాంధ్ర–కోడుమూరు : కోడుమూరు సెబ్ కార్యాలయ పరిధిలోని క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామ పరిసర ప్రాంతాల్లోని నాటు సారాతయారీ స్థావరాలపై పెద్ద ఎత్తున బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సెబ్ సిఐ రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిట్యాల పరిసర ప్రాంతాల్లో కోడుమూరు సెబ్ పోలీస్ సిబ్బంది నాటు సారాస్థావరాలపై దాడులు చేసి బెల్లం ఊటను ధ్వంసం చేశారన్నారు.చిట్యాల గ్రామ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో 2 వేర్వేరు చోట్ల మొత్తం 950 లీటర్ల నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను గుర్తించి,అక్కడికక్కడే నాటు సారా తయారీ స్థావరాన్ని ధ్వంసం చేసినట్లు సీఐ వివరించారు.దాడుల్లో కోడుమూరు సెబ్‌స్టేషన్ ఎస్సై అలిబేగ్, సిబ్బంది హనుమంతు, శంకర్ నాయక్, విరూపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు రవీంద్ర విద్యార్థులు

విశాలాంధ్ర–కర్నూలుసిటీ: కర్నూలు యోగా అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన యోగా పోటీల్లో రవీంద్ర విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం ముగిసిన జిల్లాస్థాయి యోగాపోటీల్లో రవీంద్ర విద్యార్థులు, 10–12ఏళ్ల విభాగంలోసి.సాకేత్, మొహమ్మద్‌సాద్. 12–14 ఏళ్ల విభాగంలో సి.లిఖిత్, 8–10 ఏళ్ల విభాగంలో పి.తనిష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎన్నికైన క్రీడాకారులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర విద్యా సంస్థలు వైస్ చైర్మన్ జీ. వంశీధర్ పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలోనూ సత్తా చాటి పతకాలు సంపాదించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.యోగా రోజువారి దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా మానసిక,శారీరక ఉత్సాహం ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వలన యోగాకు అంతర్జాతీయ ఆదరణ లభిస్తుందని గుర్తు చేశారు.పాఠశాల ఇంచార్జ్ భబిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి యజమానులకు దొరికిన దొంగ

విశాలాంధ్ర–కోసిగి: స్థానిక 4వ వార్డులో మాజీ జడ్పిటిసి రామకృష్ణ తమ్ముడి ఇంట్లో సోమవారం గ్రామానికి చెందిన భీమయ్య వేకువ జామున ఇంటి గేటు తాళాలు పగలగొట్టి లోపలున్న తలుపులు పగలగొడుతున్న సమయంలో ఇంటి యజమానులు గుర్తించడంతో అందరూ కలసి బయట తాళాలు వేశారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆవ్యక్తిని అదుపులో తీసుకున్నారు. అతనితో పాటు మరో వ్యక్తి వచ్చి పరారైనట్లు సమాచారం. గతంలో ఏమైనా దొంగతనాలు చేశాడా అని విచారిస్తున్నట్లు తెలిసింది.పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేసి దొంగతనం జరిగిన ప్రతి ఇంటిలో పోయిన సొమ్మును రికవరీ చేస్తే బాగుంటుందని గ్రామస్తుల అభిప్రాయపడుతున్నారు.

తుంగభద్ర జలాశయ గేట్ల ఎత్తివేత



విశాలాంధ్ర–హొళగుంద: విజయనగరం జిల్లా హొస్పేట్ తుంగభద్ర జలాశయంలో 11, 979 క్యూసెక్కుల నీరు చేరడంతో సోమవారం తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె. రెడ్డి 3 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి 7744 క్యూసెక్ నీటిని విడుదల చేశారు. జలాశయానికి వరద నీరు చేరడంతో డ్యాం పూర్తిస్థాయిలో నిండనుంది.ఇప్పటికే డ్యామ్‌లో 85 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఓ,ఆర్‌కె.రెడ్డి ఎల్లెల్సీ దిగువ, హెచ్చెల్సీ, రాయ బసవ కాలువలకు నీటిని విడుదల చేశారు. డ్యాంలో నీరు చేరికతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్త మవుతున్నాయి. తుంగభద్ర నదికి నీటిని విడుదల చేయడంతో నది పరివాహక ప్రాంతాల ప్రజలకు తాగు, సాగునీరు అందనుంది. వరద నీటిని తుంగభద్ర నదికి వదలడంతో అధికారులు నదితీర ప్రాంతాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ప్రజా ఆరోగ్యాలు పట్టని మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర–ఎమ్మిగనూరు : తుంగభద్ర ప్రాజెక్టు నుండి రెండు,మూడు రోజుల్లో ఎల్లెల్సీ కాల్వకు నీరు వస్తున్న సందర్భంలో ఎమ్మిగనూర్ ఫైర్ స్టేషన్ సమీపంలోని ఎల్లెల్సీ కాలువలోని వ్యర్థ పదార్థాలు తొలగించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న విమర్శించారు.సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ ప్రజల ఉపయోగించే తాగేందుకు ఎల్లెల్సీ కాలువ నీరును పట్టణ ప్రజలు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఎల్లెల్సీ కాలువలో వ్యర్థ,విష పదార్థాల పడి ఉండడంతో ఆవ్యర్థ పదార్థాలు తొలగించకపోతే తుంగభద్ర ప్రాజెక్ట్ నుండి వచ్చే నీరు కలుషితమై ఆ నీరును పట్టణ ప్రజలు తాగితే అనారోగ్యాలకు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వ్యర్థ పదార్థాలను తొలగించడంలో మున్సిపల్ అధికారుల మౌనం వెనుక అర్థం ఏమిటో తెలియడం లేదన్నారు. ఈ వ్యర్థ పదార్థాలు తొలగించాలని సీపీఐ ఎల్లెల్సీ కాలువ దగ్గర నిరసన చేయడం జరిగిందని, అయినా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో పట్టణ ప్రజల ఆరోగ్యంపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వ్యర్థ పదార్థాలను ఎత్తివేయాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.సీపీఐ నాయకులు భాస్కర్‌యాదవ్, సమీవుల్లా, మల్లికార్జునగౌడ్, వీరేష్,రవి,కృష్ణ,ఖాజా,నరసింహులు,సుంకన్న,తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఆయాలపై రాజకీయ విధింపు ఆపాలి-ఏఐటీయూసీ

విశాలాంధ్రబ్యూరో–కర్నూలు: ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ ఆయాలుగా స్కావెంజర్స్‌గా పని చేస్తున్న ఆయాలను టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పనిలో నుంచి దిగిపోవాలని టీడీపీ నాయకులు బలవంతంగా కొత్తవారిని పనిలోకి పెట్టుకోవడం సరికాదని ఏఐటీయూసీ జిల్లా ప్రదానకార్యదర్శి మునెప్ప విమర్శించారు.సోమవారం ఆయాలపై రాజకీయ విధింపులు ఆపి పాతవారిని పనిలో కొనసాగించాలని,వారికి భద్రత కల్పించాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, స్కూల్ ఆయాలా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుంకమ్మ,లక్ష్మీదేవి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం మార్పిడి జరిగిందని బలవంతంగా రాజకీయ వేధింపులు ద్వారా ఉద్యోగాలను తొలగించరాదన్నారు. ప్రభుత్వం 23 నెలల నుండి జీతాలు ఇవ్వకుండా పనిలో నుంచి పోమ్మనడం బాధాకరమైన విషయమన్నారు.ఇలాంటి తప్పులనే చేసి వైసీపీ అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. తక్షణమే పాతవారినే పనిలో తీసుకొని, బకాయి జీతాలు ఇప్పించాలని వారు కలెక్టర్ కోరారు.

పాఠశాల స్వీపర్స్ వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర–ఆదోని రూరల్: మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో స్వీపర్లకు పనికి తగ్గ వేతనం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌బాబు,సీపీఐ మండల కార్యదర్శి రాజులు సోమవారం మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. 30 ఏళ్ల పాటు మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాలలో వంశపారపర్యంగా స్వీపర్,ఆయాలుగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వమిచ్చే రూ.4వేలుతో పూట గడవడం కష్టతరమైందని,పనికి తగ్గ వేతనం రూ.12వేలు కల్పించాలని కోరారు.గతంలో పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వలేమని మండల విద్యాశాఖాధికారి,మున్సిపాలిటీ కార్మికులను ఇబ్బంది పెడితే ఏఐటీయూసీ నాయకత్వంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి మునిసిపల్ కౌన్సిల్ ద్వారానే జీతాలు చెల్లించే విధంగా మునిసిపల్ కౌన్సిల్లో తీర్మానం చేయించడం జరిగిందని గుర్తు చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తమ ఖాతాలో జమ, నెల వేతనాలు సక్రమంగా జమ చేసేగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సెక్యూరిటీ గార్డుల బకాయి జీతాలు ఇప్పించాలి-ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డుల బకాయిపడిన జీతాలు ఇప్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టరు రంజిత్ భాషకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిమునెప్ప, నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, సెక్యూరిటీ గాడ్స్ యూనియన్ నాయకులు జి.ప్రణీత్. బాలన్న. సురేష్, భాస్కర్‌లు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీగార్డ్స్ జీజీహెచ్‌లో మెడికల్ కాలేజీలో ,కంటి ఆసుపత్రిలో పనిచేస్తున్న గార్డులకు జీతాలు చెల్లించకుండా కార్మికులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ కాంట్రాక్టర్‌ను అడిగితే గవర్నమెంట్ మాకు జీతాల బిల్లులు చెల్లించలేదని కాబట్టి జీతాలు ఇవ్వలేమని చేతులెత్తేశారని కలెక్టరుకు తెలిపారు. కలెక్టర్ పెండింగ్ బిల్లులు,కార్మికుల జీతాలు ఇచ్చేందుకు హాస్పిటల్స్ సూపరిండెంట్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

కందులు క్వింటా గరిష్ట ధర 11,008

విశాలాంధ్ర–జిల్లా పరిషత్ : కర్నూలు వ్యవసాయ మార్కెట్ కు సోమవారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి. కందులు గరిష్ట ధర 11,008 పలికింది.కనిష్ట 6,589, మధ్య ధర 10,568లు. వేరుశనగా గరిష్టం 6,701, ఆముదం 5,675 శనగలు5,070 ఉల్లి 2,525 ఎండుమిర్చి3,099లకు కొనుగోలు చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతున్న వరద నీరు

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : ఎగువన క్రిష్ణా పరివాహ ప్రాంతంలో వరదలు కొనసాగుతుండటంతో శ్రీశైలంకు వరదనీరు ప్రవాహం కొనసాగుతుంది. ఎగువన ఆల్‌మట్టి, జూరాల, తుంగభద్రకు పెద్దఎత్తున ఇన్‌ఫ్లో ఉండటంతో వారు దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టుకు 1,33,497 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 827.60 అడుగులకు చేరుకోగా, జలాశయంలో నీటినిల్వలు 215.81 టీఎంలు కాగా ప్రస్తుతం ప్రస్తుతం 47.13 టీఎంసీల నీరు ఉంది. శ్రీ శైలం జలాశయం కుడి, ఎడమ విద్యుత్ ఉత్పత్తిని నిలిపి వేశారు. మరో రెండురోజుల్లో బారీ ఎత్తున నీరు వచ్చి చేరే అవకాశాలు ఉన్నాయి.

మధ్యాహ్న భోజనం పథకం పునః ప్రారంభించాలి- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర–హొళగుంద: ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం పునః ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్‌లు డిమాండ్ **చేశారు. సోమవారం** స్థానిక తేరుబజార్‌లో మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులు విద్యాను అభ్యసించడానికి వచ్చే సమయంలో తల్లిదండ్రులు సకాలంలో వారికి మధ్యాహ్న భోజనం అందించేందుకు ఇబ్బందులు పడుతున్నారనీ, ఈ విషయాన్ని గమనించిన గతంలో టీడీపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అమలు చేసిందని, అయితే గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో చాలా వరకు విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేయడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని గమనించి కూటమి ప్రభుత్వం యథాతధంగా మధ్యాహ్న భోజనం పథకం పునః ప్రారంభించాలని వారు కోరారు.ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు మల్లయ్య, నాయకులు రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర–దేవనకొండ : స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని తక్షణమే ఏర్పాటు చేసి, బీసీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారుమాట్లాడుతూ జిల్లా కరువుకాటకాలకు నిలయంగా మారిందని, ఈప్రాంతంలో నిరక్షరాస్యత అధికంగా ఉందన్నారు. ఉపాధి లభించక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని, ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో వారి పిల్లల చదువులకై పాఠశాలల్లో వదిలి వెళ్ళడం జరుగుతుందన్నారు. గురుకుల కేజీబీవీ ఆదర్శ పాఠశాలలో చేర్పించాలన్న సీట్లు కరువయ్యాయని, అధికారులు సీట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్రనిరాశ చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతనంగా విద్యాసంస్థలను నెలకొల్పాల్సింది మరిచి, ఉన్న విద్యాసంస్థలనే మూసి వేస్తున్నారన్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బీసీ బాలుర వసతిగృహం ఉండేదని, ప్రస్తుతం ఆ వసతి గృహ నిర్వహణ లోపంతో మూసి వేయడం జరిగిందని, ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పెడచెవిన పెట్టడం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల స్పందించి, ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని తక్షణమే ఏర్పాటు చేసి, మూసివేసిన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలకు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్, నాయకులు సురేంద్ర, అరవింద్, విష్ణు, ఉమేష్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లాలో పనిచేయడం చాలా సంతృప్తి నిచ్చింది జాయింట్ కలెక్టర్ మౌర్య

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు: కర్నూలు జిల్లాలో పనిచేయడం చాలా సంతృప్తినిచ్చింది. బదిలీ పై తిరుపతికి వెళ్తున్న కర్నూలు జాయింట్ కలెక్టర్ ఎమౌర్య అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం తిరుపతి మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో రిలీవ్ అయి వెళుతున్న సందర్భంగా అధికారులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ ప్రసంగించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మౌర్య మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా తిరుపతి నగరపాలకసంస్థ మున్సిపల్ కమీషనర్‌గా ఉత్తర్వులు వెలువడడం జరిగిందని అందులో భాగంగా కర్నూలు జాయింట్ కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యి బుధవారం కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టడం జరుగుతుందన్నా రు. విభజన తర్వాత నంద్యాల జిల్లా విధులు నిర్వహించానని,నంద్యాల జిల్లాతో పోలిస్తే కర్నూలు జిల్లాలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్న జిల్లాలో మళ్లీ పోస్టింగ్ రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నారు. కర్నూలు జిల్లాలో భవిష్యత్తులో విధులు నిర్వహించే అవకాశం వస్తే తప్పనిసరిగా వినియోగించుకుంటానని తెలిపారు. ముఖ్యంగా ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓ, కర్నూలు ఆర్డీఓ, అందరూ తహశీల్దార్లు సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందించారని తెలిపారు.

గోనెగండ్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు సీట్లు పెంచాలి

విశాలాంధ్ర–గోనెగండ్ల: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు సీట్లు పెంచాలని మండలంలోని బాలికల తల్లిదండ్రులు, మండల ప్రజలు, డిమాండ్ చేస్తున్నారు.గోనెగండ్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 280బాలికలు చదువుతున్నారు.అయితే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సీటు రావాలంటే బాలికలు 6వతరగతి, నుంచి ఇంటర్మీడియట్,బాలికలు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.దీని ఎంపిక చేసే విధానం ముందుగా డ్రాఫ్ అవుట్ బాలికలకు ఎంపిక చేస్తారు. షేమియ ఆర్ఫన్ విధానంలో తల్లి చనిపోతే బాలికలకుసీటు కేటాయిస్తారు.ఆర్ఫన్ ఎంపిక విధానంలో బాలికల తల్లిదండ్రులు లేకపోతే వీరికి సీట్లు కేటాయిస్తారు.మిగిలిన్ని సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,బాలికలకు కుల ధ్రువీకరణ, ఆధారంగా ఎంపిక చేస్తారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకున్న బాలికల కు ఇంకా 50 రాని బాలికలకు సీటు రాలేదని బాలికల, తల్లిదండ్రులు పోలాల పనికి, కూలీ పనికి తీసుకుని వెళ్తుతున్నారు.6వతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సీట్లతో పాటు భవనాలు కూడా పెంచాలి.సీట్లు అదనంగా 40నుంచి 60సీట్లు పెంచితే బాలికల భవిష్యత్తు బాగు ఉంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

ఢిల్లీలో ధర్నా వైసీపీ రాజకీ కుట్ర

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు: రాష్ట్రంకు పరిశ్రమలు , పెట్టుబడులు రాకుండా జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ కుట్రతో ఢిల్లీలో ధర్నా చేస్తున్నారని టీడీపీ కర్నూలు పార్ల మెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి, రాష్ట్రకార్యదర్శి వెంకటేశ్వర్లు విమర్శించారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతుంటే అసెంబ్లీకి వెళ్ళి ప్రజాసమస్యలు అసెంబ్లీ దృష్టికి తీసుకుపోయి పరిష్కార దిశగా పనిచేయవలసిన జగన్ ఢిల్లీకి పోయి ధర్నా చేస్తాననడం దుర్మార్గమన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 40 అవుతుందని ఇంతలోనే పెద్దఎత్తున అవినీతి జరిగిందని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని , దాడులు జరుగుతున్నాయని ఢిల్లీకి పోయి ధర్నా చేస్తాననడం జగన్‌మోహన్‌రెడ్డి కోణం బయట పడుతుందన్నారు. ఓటర్లు జగన్‌ని 11 సీట్లకు పరిమితం చేయడంను జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారం పోయిన తరువాత పత్తికొండ నియోజక వర్గంలోని బొమ్మిరెడ్డిపల్లిలో టీడీపీ కార్యకర్తలను వైసీపీ వాళ్ళు హత్య చేశారన్నారు. వినుకొండలో ఇరువురు టీడీపీ కార్యకర్తలు తమ వ్యక్తిగత కక్ష్యలతో హత్య చేసుకుంటేజగన్ టీడీపీ వాళ్ళు హత్య చేశారని ఆరోపించడం దుర్మార్గమన్నారు. మాచర్ల ప్రాంతంలో అనేక దాడులు చేసింది వైసీపీ వారు కోదా అని ప్రశ్నించారు. సొంత చెల్లి షర్మిళ, బాబాయి కూతురు సునీతారెడ్డిలు జగన్‌మోహన్‌రెడ్డికి ఓటువేయవద్దని చెప్పింది నిజం కాదా అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక, మద్యం, మైనింగ్, భూములు స్కాంలు చేశారని విమర్శించారు 151 సీట్లు ఉన్న వైసీపీని ప్రజలు 11 సీట్లకుపరిమితం చేశారని, 23 సీట్లు ఉన్న టీడీపీకి ప్రజలు 164కూటమికి ఇచ్చినా జగన్‌మోహన్‌రెడ్డికి సిగ్గురాలేదన్నారు. జగన్‌రెడ్డికి పిచ్చి ముదిరిందని, భవిష్యత్‌లో మరోసారి సిఎం కాలేరన్నారు. తండ్రి వైఎస్‌ఆర్‌ను, బాబాయి వివేకాను నీవే చంపించావనే అనుమానాలు ఉన్నాయన్నారు. వైఎస్‌ను చంపింది రియలెన్స్ సంస్థ అని చెప్పిన నీవు వారికి రాజ్య సభ సీటు ఎలా ఇచ్చావని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి శవరాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈడీ, సీబీఐ జగన్‌పై ఉన్న కేసులు త్వరితగతిన విచారణ చేయాలని , జగన్ బెయిల్ రద్దుచేసి అరెస్టుచేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీడీపీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్, పట్టణ అద్యక్షులు నాగరాజుయాదవ్‌లు ప్రసంగించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 23, జూలై 2024

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కార వేదికకు వస్తున్న వినతుల పరిష్కా రానికే అధికారులు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో సమస్యలను పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల జిల్లా అధికారులకు అందచేస్తూ, దరఖాస్తును పరిశీలించి అర్జీదారునికి సంతృప్తి ఇచ్చేలా పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు.. రెవెన్యూ సంబంధిత దరఖాస్తులకు తగిన పరిష్కారం చూపాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. కోడుమూరు మండలం, చనుగొండ్ల గ్రామానికి చెందిన గోరంట్ల అనే ఒక దివ్యాంగుడు వీల్ చైర్ లో ప్రజా సమస్య పరిష్కార వేదికకు రాగా జిల్లా కలెక్టర్ అతని దగ్గరకు వెళ్లి సమస్య గురించి ఆరా తీశారు. దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాకు మంజూరు అయిన వెంటనే అర్హత మేరకు అందజేస్తామని కలెక్టర్ దరఖాస్తుదారునికి తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-కోడుమూరు : వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా దోమలు పెరిగడం కారణంగా దోమల వల్ల సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా జిల్లా సహాయ అధికారి చంద్రశేఖరరావు కోరారు. సోమవారం పట్టణంలోని ఏపీ మోడల్,కేజీబీవీ పాఠశాలలను జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి చంద్రశేఖరరావు సందర్శించారు. ఆయా పాఠశాలల తరగతి గదులను, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్లో ముఖ్యంగా దోమల కాటు వల్ల మలేరియా,డెంగ్యూ, మెదడువాపు జ్వరాలు అధికంగా సంభవిస్తాయన్నారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రభుత్వ రెసిడెన్షియల్,ఏపీ మోడల్, కేజీబీవీ పాఠశాలల్లోని అన్ని గదులలో ఆల్ఫా సైపర్ మిథనిన్ మందు పిచికారి చేయించినట్లు అన్నారు. కలుషితమైన నీరు ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, అతిసార వ్యాధులు సోకే ప్రమాదం ఉందని,దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల, ఇళ్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవలెనన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగవలెనని, చేతులను తరచూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోడుమూరు వైద్యాధికారి డాక్టర్ మదన్ శేఖర్,ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గౌసియా బేగం, సబ్ యూనిట్ ఆఫీసర్ రంగస్వామి, ఎంపీహెచ్ ఈవోకే నరసప్ప, హెల్త్ సూపర్‌వైజర్ కె.కమాల్ సాహెబ్ పాల్గొన్నారు.

చెరువులకు గండి..

- మరమ్మతులకు నిధులు ఇవ్వని గత ప్రభుత్వం
- ఐదేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితం
- చుక్కనీరు నీరు నిలవడం లేదని రైతుల ఆందోళన
- పెద్ద ఎత్తున ఆక్రమణలో చెరువులు
- అమృతసరోవర్ నిధులు దుర్వినియోగం
- శిథిలావస్థలో పంట కాలువలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చెరువుల కింద సేద్యం సంక్షోభంలో పడిపోయింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెరువుల్లో చుక్క నీరు నిలబడటం లేదు. ఉపాధి హామీ నిధులతో నామమాత్రంగా పనులు చేసి వదిలేస్తున్నారు. నీరున్నచోట పంట కాలువల్లేవు. ఫలితంగా పొలాలు బీడుబారిపోతు న్నాయి. వైసీపీ పాలనలో నిధులు మంజూరు కాకపోవ డంతో చెరువుల, పంట కాలువల మరమ్మతు పనులు చేయలేదు. కేవలం ప్రతిపాదనలతోనే సరి పెట్టారు.నంద్యాల పార్లమెంట్ పరిధిలో 25 మండలాల్లో 262 చెరువులు ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్ పరిదిలో 109, పంచాయతీ రాజ్ పరిధిలో 153 చెరువులు ఉన్నాయి. ఈ ఏడాది చెరువు లకు నీరు చేరకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో చిన్న పెద్ద చెరువులు 50 వరకు ఉన్నాయి. ఆళ్లగడ్డ, రుద్రవరం, శిరివెళ్ల, చాగలమర్రి, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, సంజామల వెలుగోడు, ఆత్మకూరు, కొత్తపల్లె, జూపాడు బంగ్లా, మిడుతూరు మండలాల్లో 31243 హెక్టార్ల ఆయ కట్టు ఉంది. బండి ఆత్మకూరు మండలంలో 12 చెరువుల కింద 3951 ఎకరాల ఆయకట్టు ఉంది. మహానంది. మండలంలో చెరువులు ఉండగా 1892 ఎకరాల ఆయ కట్టు ఉంది. పాణ్యం బనగానపల్లె అవుకు మండలాల్లో 21 చెరువులు కింద 7914 ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది. 2018-19లో చెరువుల మరమ్మతులకు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో ముత్యాలపాడు చెరువు రూ.4 కోట్లు, డి.వనిపెంట చెరువు అలుగు మరమ్మతులకు రూ.కోటీ పనులు చేశారు. నామ మాత్రంగా పనులు చేశారన్న విమర్శలు ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభమై 40 రోజులు అవుతున్నా ఆశించిన వర్షాలు కురవక పోవడంతో చెరువులకు నీరు అందలేదు ఆయకట్టు సాగు ఇబ్బందిగా మారింది.

శిథిలావస్థలో పంట కాలువలు : పంట కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పంట కాలువలకు మరమ్మతులు చేపట్టక పోవడంతో ముళ్ల కంపలు నిండుకొని చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. ప్రతి ఏడాది చెరువులకు మాత్రమే నామమాత్రంగా పనులు చేసి వదిలేస్తున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో 20 చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల కింద పంటకు కాలువలు, తూములు సరిగా లేకపోవడంతో ఆయకట్టు రైతులకు సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల కిందగల పంట కాలువల గురించి పాలకులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొత్తగా వచ్చిన టీడీపీ ప్రభుత్వంలోనైన చెరువులు, పంట కాలువల మరమ్మతు పనులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

ఆక్రమణలో చెరువులు : నియోజకవర్గంలో చిన్న, పెద్ద చెరువులు 50 దాకా ఉన్నాయి. వీటిలో చాలా ఆక్రమణకు గురయ్యాయి. ఆక్రమణదారులు చెరువులను పూడ్చి వేసి భూములుగా మార్చుకుంటున్నారు. ఇది ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా అదికారులు, ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారే తప్ప, చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాగలమర్రి మండలంలోని వనిపెంట, ముత్యాలపాడు, తిప్పనపల్లె, చింతల చెరువు గ్రామాల్లోని చెరువులు ఆక్రమించుకొని భూములు సాగు చేసుకుంటున్నారు. రుద్రవరం, ఆళ్లగడ్డ, శిరివెళ్ల, ఉయ్యాలవాడ, మండలాల్లోని చెరువులు ఆక్రమ ణకు గురి కావడంతో చెరువు విస్తీర్ణం తగ్గిపోయింది ఆయకట్టుకు నీరందించ లేయాపోతున్నాయి. చెరువుల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు సర్వే జరిపితే వాస్తవాలు వెలుగు చూస్తాయి. చెరువుల కొలతలు పూర్తి చేసి హద్దులను సూచిస్తే చెరువు ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది.

అమృతసరోవర్ నిధులు దుర్వినియోగం : చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు, తిప్పనపల్లె చెరువుల్లో 2022-23లో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అమృతసరోవర్ పదకం ద్వార ఉపాధి కూలీలచే చెరువు మరమ్మతు పనులు చేశారు. చెరువుల్లో పూడితీత, రబ్బరు చెట్ల తొలగింపు పక్రమంగా చేయలేదన్న విమర్శలున్నాయి. ముత్యాలపాడు చెరువు రూ.813 లక్షలు ఖర్చు చేశారు. జ్ఞానపర్తి చెరువు కింద రూ.3.70 లక్షలు ఖర్చు చేసి, చెరువు వాడికతీత పనులు చేశారు. నామమాత్రంగా కూలీలచే పనులు చేయిం నిధులు దుర్వినియోగం చేశారన్న విమర్శు ఉన్నాయి. ఈ పనులపై అధికారులు విచారణ దేవడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. కూలీల మస్టర్లో చేతివాటం ప్రదర్శించారన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై ఏపీవో నిర్మలను వివరణ కోరగా అమృతసరోవర్ నిధులతో రెండు చెరువుల్లో ఉపాది కూలించే పూడికతీత పనులు చేశామన్నారు. మస్టర్ల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు లేవని వెల్లడించారు. పనులకు వచ్చిన కూలీలకు మాత్రమే మస్టర్లు వేశామని తెలిపారు.

తగ్గిన భూగర్భజలాలు : సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడంతో భూగర్భజలాలు తగ్గాయి. బోరుబావుల కింద నీరు తగ్గింది. బావులు పూర్తిస్థాయిలో నీటి మట్టం తగ్గిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగర్భజలాలు ఎప్పుడు లేనివిధంగా ఉన్నాయి. వర్షాలు కురిసి చెరువులు నిండితే వరి సాగు చేసేందుకు వీలవుతుందని రైతులు చెబుతున్నారు.

పట్టించుకోవడం లేదు - అంకిరెడ్డి, రైతు, ముత్యాలపాడు : చెరువులు మరమ్మతుల గురించి పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఉపాధి కూలీలచే నామ మాత్రంగా పనులు చేసి వదిలేస్తున్నారు. నిధులు దుర్వినియోగం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు. పంట కాలు వలు సరిగా లేక చివరి ఆయకట్టుకు నీరందడం లేదు.

చెరువుల మరమ్మతులు చేపట్టాలి - గోపాల్, రైతు, డి.వనిపెంట: గ్రామాల్లోని చెరువులు, పంట కాలువల మరమ్మతు పనులు చేపట్టాలి. వైసీపీ ప్రభుత్వంలో చెరువుల మరమ్మతు గురిం చి పట్టించుకోలేదు. టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన నిధులతోనే పనులు చేసి చేతులు దులుపుకున్నారు. డి.వనిపెంట అలుగు సమీపంలో చెరువు ఆక్రమణకు గురైంది. చెరువుల ఆక్రమణపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలి.

ప్రతిపాదనలకే పరిమితం - మునాఫ్, చిన్ననీటిపారుదల శాఖ ఏఈ, ఆళ్లగడ్డ : చెరు వుల మరమ్మతులు చేయ దానికి ప్రతిపాదనల తోనే సరిపోయింది. 2018-19లో నియోజ కవర్గంలో చెరువుల మరమ్మతులకు రూ.20 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు నిధులు మంజూరు కాలేదు. ఐదేళ్ల నుంచి నిధులు రాకపోవడంతో పనులు చేపట్టలేదు. చెరువుల అక్రమణ వాస్తవమే రెవెన్యూశాఖ. సహకారం అవసరం. ఆక్రమణలను అడ్డుకునేందుకు చెరువులు కొలతలను పూర్తి చేసి హద్దులను సూచిస్తే హద్దురాళ్లు పాడేందుకు సిద్ధంగా ఉన్నాం. చెరువుల ద్వారా రైతులకు సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చూస్తాం.

నీటి రాకతో ఎల్లెల్సీ దిగువ కాలువ కళకళ

విశాలాంధ్ర-హొళగుంద : తుంగభద్ర ఎల్లెల్సీ దిగువ కాలువలో సోమవారం తెల్లవారుజామున 5:30 గంటలకు భారీ స్థాయిలో నీటి ప్రవాహం కొనసాగుతుంది. కొత్త నీటి రాకతో ఎల్‌ఎల్సీ కాలువ కళకళలాడుతుంది. కాలువకు నీరు చేరడం తో 184 కిలోమీటర్ వద్ద 4 డివిజన్ ఎస్‌డిఓ ప్రసన్న కుమార్ జేఈఈలు నవజీవన్ రెడ్డి, గోపీచంద్ సిబ్బంది మహమ్మద్ రఫీ, గౌస్, ఆనంద్, చిన్న, వీరేష్‌లు గంగమ్మ పూజ చేసి కొత్త నీటిని స్వాగతించారు. కొత్తనీరు రాకతో ప్రజలు ఆయకట్టు రైతులు, రజకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎస్డీవో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ లో ఇప్పటికే 85 టీఎంసీల నీరు లభ్యత ఉన్నాయని త్వరలో డ్యాం పూర్తి స్థాయిలో నిండుతుందని ఆంధ్ర కోట ప్రకారంగా ఆయకట్టు పొలాలకు నీటిని సరఫరా చేస్తామని రైతులు ఎవరు నీటిని వృధా చేయొద్దని విజ్ఞప్తి చేశారు. 1633 అడుగులు గానూ 1627.79 అడుగుల నీరు డ్యాముకు చేరింది. పది రోజుల తర్వాత కాలువలోని నీటిని ఎస్‌ఎస్ ట్యాంకులకు మళ్ళించి శుద్ధికరించిన మంచి నీటిని ప్రజలకు సరఫరా చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాం నీలా తెలిపారు.

పురుగు మందుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-గోనెగండ్ల : పురుగు మందుల దుకాణాలను సోమవారం ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారిఫాణి హేమలతలు తనిఖీ చేశారు. మల్లికార్జున స్వామి ట్రేడర్స్,బడేసావలి ట్రేడర్స్ షాపులను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ ప్రతి డీలర్ తప్పనిసరిగా పురుగు మందులకు సంబంధించిన పీడబ్ల్యూ ఉంచుకోవాలని, స్టాక్ రిజిస్టర్, బోర్డు అప్డేట్ చేస్తూ ఉండాలని, దుకాణాదారుడు, రైతులకు సంతకం ద్వారా తప్పకుండా రసీదు ఇవ్వాలని సూచించారు. బయోమందులు అమ్మే డీలర్లు తప్పకుండా జీ2, లేదా జీ3 సర్టిఫికేట్ ఉన్న మందులనే అమ్మవలేను.జీ2,జీ3, సర్టిఫికేట్ లేని బయోమందులు అమ్మరాదన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది షఫీ, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-హొళగుంద: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఎస్కే గిరి రూ.3,100లు, 2007-08 బ్యాచ్ లో చదివిన విద్యార్థి బి.అంబన్న రూ.2 వేల ఆర్థిక సాయాన్ని హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్‌కు సోమవారం అందించారు. హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థి టి.ఈసా హైస్కూల్ ఆవరణంలో 500 మొక్కలు నాటడానికి సొంత ఖర్చులు చెల్లించి, ఎమ్మిగనూరుకు వాహన సదుపాయాన్ని కల్పించారు. హైస్కూల్ అభివృద్ధికి పాటు పడుతున్న పూర్వ విద్యార్థులకు హెచ్‌ఎం నజీర్‌అహ్మద్ అభినందించారు. అందరి సహకారంతో హైస్కూల్ అభివృద్ధి చేపడుతామని విద్యాభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీటీ ఉచిత విద్య కోసం హైస్కూల్ విద్యార్థిని హిందుజా కర్నూలు చైతన్య కాలేజ్‌కు ఎంపికైనందుకు హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫర్హద్ బేగం, తిప్పే స్వామి, మురళి దర్ తదితరులు పాల్గొన్నారు.

కౌడేపీర్ల ఉత్సవానికి అనుమతికి వినతి

విశాలాంధ్ర-పెద్ద కడ బూరు: మండల పరిధిలోని కల్లుకుంట గ్రామ కౌడేపీర్ల ఉత్స వాలకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు సోమవారం పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ మహేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ కౌడేపీర్ల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. కుల, మతాలకు అతీతంగా సామరస్యంతో జరుపుకోవాలన్నారు. కౌడేపీర్ల పండుగ సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఇందులో గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్, గ్రామ పెద్దలు నాగప్ప, దాసప్ప రెడ్డి, సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయ భవనంలో శిక్షణను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస రావు ప్రారంభించారు. తర్వాత జ్యోతిప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 22 నుంచి 26 వరకు మధ్యవర్తిత్వంలను ఏవిధంగా చేయాలని న్యాయవాదులకు అవగాహన కల్పించనున్నారు. చెన్నై నుండి మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది రత్నతారా, జి.శశీదేవి వచ్చారని ఆయన తెలిపారు. తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఈ కార్యక్రమమును కొనసాగించారు వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వమని తెలిపారు. దీంతో కోర్టుల్లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, కడప, చిత్తూరు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ మండల స్థాయి అధికారులు సమస్యలను సత్వరమే పరిష్కారం కోసం చొరవ చూపాలని ఎంపీడీవో రఘురాం, డిప్యూటీ తహశీల్దార్ తులసి కృష్ణలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారక వేదిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం, భూ సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. సమావేశానికి హాజరైన అధికారులతో వారు మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు మనందరం జవాబుదారీగా ఉండి పరిష్కరించవలసిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.

వందేళ్ల నుంచి మొహరం వేడుకలు

విశాలాంధ్ర-మద్దికెర: మండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో మొహరం వేడుకలను గ్రామ ప్రజల సమక్షంలో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని, చిన్న పెద్ద కలిసి నిప్పుల గుండం చుట్టూ ఆడుతూ పాడుతూ అడుగులు వేస్తామని, ఇప్పటివరకు మా గ్రామంలో మొహరం వేడుకలను నూరు సంవత్సరాలు దాటిన కుల మతాలకు అతీతంగా జరుపుకుంటున్నామని సోమవారం గ్రామ ప్రజలు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ కోరిన కోరిక తీరిన భక్తులు పీర్ల దేవుళ్లకు చక్కెర, నగదు, బంగారు లేక వెండి రుపాలలో దేవుళ్లకు కానుకలుగా సమర్పించు కుంటారని, రాష్ట్రంలో జరిగే మొహరం వేడుకలు ముగిసిన మూడు రోజుల తర్వాత మా గ్రామంలో మొహరం పండుగ మొదలవుతుందని, ఆదివారం చిన్న చెరుగెత్తు, సోమవారం పెద్ద చెరుగెత్తు మంగళవారం దేవుళ్ళు వేటికి వెళ్తారని గ్రామ పెద్దలు తెలిపారు.

అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ ఆదేశిం చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చాయి. వాటిలో ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు సమస్యలపై ప్రజలు అర్జీలు ఇచ్చినట్లు అడిషనల్ కమిషనర్ తెలిపారు. మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, ఆర్ఓ జునైద్, డిసిపి సంధ్యా, డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లల్లో సౌకర్యాలు కల్పించాలని

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : మహిళా హాస్టలను సౌకర్యాలు కల్పించాలని అధికారులకు హెచ్చరించారు. రాయలసీమ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ఎన్‌టీకే నాయక్ సోమవారం మహిళ హాస్టల్ పరిశీలించారు. నూతనంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని వారు అధికారులకు ఆదేశించారు హాస్టల్ పరిశుభ్రంగా ఉండేలా కృషి చేయాలన్నారు. వర్షాల కారణంగా వ్యాధులను వచ్చే అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రత చేయించాలని వారు కోరారు.

శిక్షా సప్తహ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



విశాలాంధ్ర-హొలగుంద: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం నుండి 29వ తేదీ వరకు జరిగే శిక్ష సాప్తహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో-1 సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌తో పాటు అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తహ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక వనరులతో విద్యార్థులలో సృజనాత్మకను వెలికితీయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్యం జ్ఞాపకశక్తి విజ్ఞానం లౌకిక జ్ఞానంతో పాటు అన్ని రంగాల్లో రాణించల చూడాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో శిక్షసప్తహ కార్యక్రమాన్ని జరపాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు లను, ప్రయోగాలను ప్రదర్శించారు. ఎంఈవో-2 జగన్నాథం, హెడ్మాస్టర్ నజీర్మర్, సీఆర్పీలు రేణుక, లక్ష్మన్న, రాము ఉపాధ్యాయులు విద్యార్థులు దళితులు పాల్గొన్నారు.

పంటల సాగులో వ్యవసాయ సూచనలను పాటించండి

విశాలాంధ్ర - తుగ్గలి: మండల వ్యాప్తంగా పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను సలహాలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పలు రకాల పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలో పత్తి, వేరుశనగ, ఆముదం, మొక్కజొన్న, మినుము, కంది, మిరప, ఉల్లి, టమోటా పంటలను రైతులు సాగు చేసుకోవడం జరిగిందన్నారు. తుగ్గలి గ్రామంలో ఆముదం,కంది మరియు సజ్జలు పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్, స్టేషనరీస్ పంపిణీ

విశాలాంధ్ర-ఆదోని రూరల్: పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీలో పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుక్స్, స్టేషనరీస్ ను కామర్స్ ఆఫ్ ఛాంబర్స్ మరియు అన్ని వ్యాపార అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు సొంత నిధులతో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు ఆహ్వానం మేరకు హోటల్ అసోసియేషన్ కార్యదర్శి టి.వీరేష్, గౌరవ అధ్యక్షులు రాజు స్వామి, గౌరవ సలహాదారులు విట్టా రమేష్, సహాయ కార్యదర్శి సి.వీరేష్ ఉపాధ్యక్షులు ఎస్కే సోమశేఖర్, కార్యవర్గ సభ్యులు బీసీ చంద్ర శేఖర్, ఎస్ఎల్వీ వెంకటరెడ్డి పాల్గొని విద్యాభ్యాసం పట్ల క్లుప్తంగా వివరించారు. విద్యార్థులకు బుక్స్,స్టేషనరీస్ ఇంకా కావలసి వస్తే ప్రధానోపా ధ్యాయుడు రమేష్ నాయుడుకు రూ,,10వేలు ఇవ్వడం జరుగుతుందని విట్ట రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా విట్ట రమేష్, ప్రధానో పాధ్యాయుడు రమేష్ నాయుడుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.